## సమగ్ర శిక్ష కాంట్రాక్టు పోస్టులకు రేపటినుంచి ఆన్‌లైన్ పరీక్ష

- 22,662 మంది దరఖాస్తు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

సమగ్ర శిక్ష పథకంలోని వివిధ రకాల కాంట్రాక్టు పోస్టుల భర్తీకి సోమ, మంగళవారాల్లో ఆన్‌లైన్‌లో రాతపరీక్షలు జరగనున్నాయి. ఈ పోస్టులకు 22,662 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ టి విజయ్‌కుమార్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లో 32 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. హైదరాబాద్‌లో 27 కేంద్రాల్లో 20,962 మంది, కరీంనగర్‌లో రెండు కేంద్రాల్లో 950 మంది, వరంగల్‌లో మూడు కేంద్రాల్లో 750 మంది అభ్యర్థుల చొప్పున పరీక్షలు రాస్తారని పేర్కొన్నారు. ఈనెల 23న ఉదయం 9 నుంచి 11.30 వరకు ఐఈఆర్పీ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ల పోస్టులకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు మండల, జిల్లా డాటా ఎంట్రీ ఆపరేటర్ల పోస్టులకు పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 24న ఉదయం 9 నుంచి 1.30 గంటలకు అసిస్టెంట్ ప్రోగ్రామర్, సిస్టం అనలిస్ట్ పోస్టులకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు.

## వీధి బాలలకు కేజీబీవీలు, యూఆర్ఎస్‌లో ప్రవేశం

- డీఈవోలకు విద్యాశాఖ కమిషనర్ ఆదేశం

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

బాలకార్మికులు, రైల్వేస్టేషన్లు, బస్టాండ్లలో పారిపోయి, కనిపించకుండా పోయిన వారు, అనాథలు, బిక్షగాళ్లు, వీధి బాలలకు కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ), అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ (యూఆర్ఎస్)లలో ప్రవేశం కల్పించాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ టి విజయ్‌కుమార్ శనివారం జిల్లా విద్యాశాఖాధికారులు (డీఈవో)లకు ఆదేశాలు జారీ చేశారు. ఆపరేషన్ స్మైల్ పేరుతో అలాంటి పిల్లలను గుర్తించడం కోసం వచ్చేనెల 1 నుంచి 31వ తేదీ వరకు పోలీసు శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఆ పిల్లలకు కేజీబీవీ, యూఆర్ఎస్‌లలో ప్రవేశం కల్పిస్తామని వివరించారు. ఆ పిల్లల కుటుంబాల వివరాలు తెలిసే వరకు ఇక్కడ ప్రవేశం ఉంటుందని తెలిపారు. ఒకవేళ వారు ఇక్కడే చదవాలని నిర్ణయించుకుంటే చేర్చుకుంటామని పేర్కొన్నారు. 14 ఏండ్ల లోపు పిల్లలను పోలీసు అధికారులు గుర్తించి తీసుకొస్తారని తెలిపారు. వారికి బట్టలు, బ్లాంకెట్, ప్లేట్, గ్లాసు, మందులు ఇస్తారని పేర్కొన్నారు.

# కార్పొరేటీకరణతో నష్టం

**ప్రభుత్వరంగంతోనే పేదలకు వైద్యం**

- జనవిజ్ఞాన వేదిక జాతీయ సదస్సులో వక్తలు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

వైద్యవైద్య, ఆరోగ్యసేవలను ప్రభుత్వ పరిధిలో ఉంటేనే పేదలకు వైద్యం అందుబాటులో ఉంటుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ చేసిన వైద్యవిద్య, ఆరోగ్యసేవలు కేవలం ధనవంతులకే పరిమితమ య్యాయని వారు విమర్శించారు. గతంలో గుజరాత్‌లో ప్రబలిన ప్లేగు వ్యాధిగ్రస్తులకు, ప్రస్తుతం ఎయిడ్స్ రోగులకు సేవలందించే విషయంలోనూ ప్రయివేటు రంగం ముందుకు రావడం లేదని గుర్తు చేశారు. జన విజ్ఞాన వేదిక (ఏఐపీఎస్ఎన్ అనుబంధం) ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం రెండు రోజుల జాతీయ సదస్సు హైదరాబాద్‌లో ప్రారంభమైంది. పద్మశ్రీ ప్రొఫెసర్ దాసరి ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ప్రారంభ కార్యక్రమంలో ఏఐపీఎస్ఎన్ ప్రధాన కార్యదర్శి పి.రాజమాణిక్యం, ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ గోపాలం శివన్నారాయణ, జన విజ్ఞాన వేదిక (జెవివి) ప్రధాన కార్యదర్శి రావుల వరప్రసాద్, సదస్సు కార్యనిర్వాహక కార్యదర్శి ఎ.సురేష్ తదితరులు పాల్గొన్నారు. రాజమాణిక్యం మాట్లాడుతూ మెడికల్ సీట్లు అమ్ముకోడానికే అన్నట్టుగా కేంద్రం ప్రయివేటు మెడికల్ కాలేజీలకు అనుమతిస్తున్నదని విమర్శించారు. డాక్టర్ గోపాలం శివన్నారాయణ మాట్లాడుతూ తెలంగాణలో 80 శాతం మంది, ఆంధ్రప్రదేశ్‌లో 70 శాతం మంది ప్రజలకు నాణ్యమైన వైద్యం అందడం లేదన్నారు. చేపమందు పేరుతో అస్తమా రోగాన్ని తగ్గిస్తామని జరిగిన మోసాన్ని ఎలా అడ్డుకట్ట వేశామో వివరించారు. చేపమందును ఆరుసార్లు తీసుకున్న తగ్గని 1200 మంది అస్తమా రోగుల వివరాలను హైకోర్టుకు సమర్పించడంతో అది మందు కాదనే విషయం స్పష్టం చేశామని తెలిపారు. దాసరి ప్రసాదరావు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులోకి వైద్యం తీసుకెళ్లేలా ప్రజారోగ్యరంగంలో నూతన ఆవిష్కరణలు జరగాలని ఆకాంక్షించారు.

**ఖరీదైన వైద్యవిద్య : డాక్టర్ రమాదేవి**

ఉచితంగా, నామమాత్రపు ఖర్చులతో లభించే వైద్యవిద్యను వ్యాపారంగా మార్చారని గాంధీ మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవి విమర్శించారు. వైద్యం, ఆరోగ్యసంరక్షణ అనే అంశంపై హర్యానా ప్రభుత్వ పర్యవేక్షకులు ఆర్.ఎస్. దహియా అధ్యక్షతన జరిగిన సెషన్ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య తగ్గిస్తూ ప్రయివేటు మెడికల్ కాలేజీల సంఖ్య పెంచడం అనాలోచిత చర్య అని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు సరైన నిర్ణయం తీసుకోలేకపోవడంతో కొన్ని రాష్ట్రాల్లో అవసరానికి మించి ఎక్కువగా మెడికల్ కాలేజీలున్నాయనీ, మరికొన్ని రాష్ట్రాల్లో అవసరాని కన్నా తక్కువగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ మెడికల్ సర్వీసెస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ నీట్, నెక్ట్స్ లాంటి పరీక్షలు కేవలం వ్యాపారులు కోచింగ్ సెంటర్లు పెట్టుకోవడానికే పనికొస్తాయని విమర్శించారు.

**గిరిజనులకేది వైద్యం? :డాక్టర్ రాంకిషన్**

గిరిజనుల జనాభా, రోగులపరంగా వారికోసం ప్రభు త్వాలు నిధులు కేటాయించడం లేదని మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డి. రాంకిషన్ అభిప్రాయపడ్డారు. చెంచుల ఆరోగ్యం ఎవరికి పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐపీఎస్ఎన్ ప్రజా ఆరోగ్య ఉద్యమం గ్లోబల్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ సుందరరామన్ తదితరులు పాల్గొన్నారు.

### ఆయుష్మాన్ భారత్‌తో ప్రజారోగ్యానికి నష్టం

ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలతో ప్రజారోగ్యానికి నష్టమని ఢిల్లీ సైన్స్ ఫోరం ప్రతినిధి రిచాచింతన్ అభిప్రాయపడ్డారు. గత కొన్నేండ్లుగా జాతీయ ఆరోగ్య మిషన్‌కు క్రమేణా నిధులు తగ్గించిన కేంద్రం ఆయుష్మాన్ భారత్‌కు కేటాయించిందన్నారు. దీంతో ప్రజల కన్నా కార్పొరేట్ ఆస్పత్రులకే లాభం కలుగుతుందన్నారు. అవాంఛనీయంగా పేదలను ఆస్పత్రుల్లో చేర్చుకుంటారనీ, ప్రొసీజర్లు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలన్న సంగతిని విస్మరించారని అభిప్రాయపడ్డారు. బెంగుళూరు సెయింట్ జాన్స్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ జాన్‌వర్గీస్ మాట్లాడుతూ, విదేశీ నిధులు మునపటిలా రావడంలేదని, ఉన్నంతలో ప్రభుత్వేతర ఆస్పత్రులు ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రయత్నిస్తున్నా యని తెలిపారు.

## భారీగా డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు

- 24 మందికి స్థానచలనం

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో భారీగా డిప్యూటీ కలెక్టర్లు బదిలీ అయ్యారు. ఏకంగా 24 మంది డిప్యూటీ కలెక్టర్లకు ప్రభుత్వం స్థానచలనం కల్పించింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ శనివారం ఉత్తర్వులు (జీవో నెంబర్ 366) విడుదల చేశారు. తొమ్మిది మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేసినప్పటికీ వారికి పోస్టింగులు ఇవ్వలేదు. వారిని రెవెన్యూశాఖకు రిపోర్టు చేయాలని కోరారు. ఇక ఐఏఎస్ అధికారి అనురాగ్ జయంతిని బదిలీ చేశారు. సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాలని సూచించారు. ఇటీవల తహసీల్దార్ విజయారెడ్డి సజీవదహనం, తహసీల్దార్లు, రెవెన్యూ ఉద్యోగుల ఆందోళన, కొత్త రెవెన్యూ చట్టం తెస్తామని ప్రభుత్వం ప్రకటించడం ఈ నేపథ్యంలో భారీగా డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు జరగడం చర్చనీయాంశమైంది.

## 'టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేసీఆర్ నౌకర్లు'

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద నౌకర్లుగా పని చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత, సంగారెడ్డి శాసనసభ్యుడు జగ్గారెడ్డి విమర్శించారు. ప్రజా సమస్యలను అధికార పార్టీ ఎమ్మెల్యేలు పట్టించుకోవటం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... సంగారెడ్డి నియోజకవర్గంపట్ల ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని అన్నారు. గత రెండేండ్ల నుంచి సింగూరు డ్యామ్ నీటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారనీ, దీంతో నీటి సమస్య తలెత్తిందనీ వాపోయారు. సంగారెడ్డి నియోజకవర్గంలో నీటి కొరతను తీర్చాలంటూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అనేకమార్లు విన్నవించినా ఫలితం లేకపోయిందని చెప్పారు. ఈనెల 31లోపు గోదావరి నీటిని తమ ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు. జనవరి 2న హరీశ్‌రావును సంగారెడ్డిలో తాను ప్రజలతో కలిసి అడ్డుకుంటానని తెలిపారు.

# ప్రశ్నించే గొంతుకలపై ఉక్కుపాదం

**అర్బన్ నక్సల్స్ పేరుతో అరెస్టులు**

- రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ
- ప్రజలు ఐక్యంగా ప్రతిఘటించాలి
- నిర్బంధానికి వ్యతిరేకంగా జరిగిన రౌండ్‌టేబుల్లో వక్తలు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

ప్రజల హక్కులను ప్రశ్నించే గొంతుకలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి. రాములు విమర్శించారు. రాజ్య నిర్బంధకాండపై శనివారం హైదరాబాద్‌లోని ఎస్‌వీకేలో పౌరహక్కుల సంఘం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా తెలంగాణలో అప్రకటిక ఎమర్జెన్సీ పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాపోరాటాల్లో చురుగ్గా పాల్గొన్న వ్యక్తులను మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణతో అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ నిర్బంధకాండను ప్రజలు సంఘటితంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ తెలంగాణలో రాజకియాలను నేరమయం చేసేందుకు సర్కార్ కుట్ర పన్నుతున్నదన్నారు. వ్యక్తులు తప్పులు చేస్తే శిక్షించాలి తప్ప మొత్తం సంఘాలపై రుద్దడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే ఇలాంటి చర్యలకు స్వస్తి పలకాలని హితవు పలికారు. ప్రొఫసర్ హరగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న సంఘటనలు ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నాయన్నారు. గద్వాల, చర్ల, హైదారబాద్(ఎల్‌బీనగర్) కుట్ర కేసులను నమోదు చేసిన పోలీసులు 51 మందిపై ఊపాలాంటి క్రూరమైన చట్టాలను నమోదు చేసి అక్రమంగా నిర్బంధించారని విమర్శించారు. ప్రభుత్వ నిర్బందకాండను వ్యతిరేకంగా అన్ని ప్రజాసంఘాలు, సంస్థలతో విశాల ఐక్య వేధికను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. నల్ల చట్టాల కు వ్యతిరేకంగా జరిగే ఈ ఉద్యమంలో ప్రజలందరూ భాగస్వాము లు కావాలని పిలుపు నిచ్చారు. ప్రొఫెసర్ లక్ష్మణ్ మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు చేసిన సందీప్, దేవేంద్ర, స్వప్న, క్రిష్ణ, మెంచు రమేష్, జగన్ మొదలగు ప్రజాసంఘాల నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు రూన్సీ మాట్లాడు తూ హక్కుల కోసం పోరాడుతున్న వారిని అణిచివేసేందుకు ప్రభుత్వం తప్పుడు కేసులు నమోదు చేస్తున్నదని విమర్శించారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకు లు బాలమల్లేష్, తెలంగాణ జనసమితి నాయకులు విశ్వేశ్వర్‌రావు. పాలమూరు అధ్యయన వేధిక నాయకులు రాఘవా చారి, తెలం గాణ ప్రజాఫ్రంట్ అధ్యక్షులు రవిచంద్ర, రఘునాథ్, రణధీర్, వివిధ ప్రజాసంఘా లకు చెందిన నాయకులు నసీరుద్దీన్, బాలరాజు, నారాయణరావు, రమేష్, అనిత, బండికిరణ్, శ్రీనివాస్, ప్రదీప్, లక్ష్మినారాయణ, పర్శరాం, రాహుల్, రాము, రమాదేవి తదితరలు పాల్గొన్నారు.

# మతాల మధ్య బీజేపీ చిచ్చు

**సీఏఏతో దేశం రావణకాష్టం**

- కాల్పులకు మోడీ బాధ్యత వహించాలి
- సీఏఏపై కేసీఆర్‌ది ద్వంద్వ వైఖరి: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**నవతెలంగాణ-నల్లగొండప్రాంతీయప్రతినిధి, రంగారెడ్డి ప్రతినిధి**

హిందూముస్లింల ఐక్యతకు చిహ్నంగా ఉన్న భారతదేశంలో మత ఘర్షణలు సృష్టించేందుకు పౌరసత్వ సవరణ చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆ పార్టీ ప్లీనరీ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డితో కలిసి ఆయన హాజరై మాట్లాడారు. రాజ్యాంగంలోని 14వ ఆర్టికల్‌ను తుంగలో తొక్కి, ముస్లింలపై వివక్ష ప్రదర్శిస్తూ తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టంతో దేశం రావణకాష్ఠంగా మారిందన్నారు. ఉత్తరప్రదేశ్‌లో నిరసన గళం వినిపిస్తున్న ప్రజలను పోలీసులు కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు. ఈ కాల్పులకు మోడీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బీజేపీ చేస్తున్న హిందుత్వ రాజకీయాలకు కొరకరాని కొయ్యగా ఉన్న కేరళ వామపక్ష ప్రభుత్వాన్ని దెబ్బతీసేందుకు మోడీ సర్కార్ కుట్ర పన్నుతోందని విమర్శించారు. ఇప్పటికే పశ్చిమబెంగాల్, త్రిపురలో వామపక్షాలు అధికారంలోకి రాకుండా దెబ్బతీసి, కేరళలో అనేక కుట్రలు చేస్తోందన్నారు. బీజేపీ కుట్రలను ప్రజా మద్దతుతో సీపీఐ(ఎం) ప్రభుత్వం తిప్పికొడుతున్నదని వివరించారు. పౌరసత్వ సవరణ చట్టంపై సీఎం కేసీఆర్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రంలోని ముస్లింల ఓట్ల కోసం పార్లమెంట్‌లో బిల్లుకు వ్యతిరేకంగా వ్యవహరించిన టీఆర్ఎస్.. రాష్ట్రంలో నిరసన గళం వినిపిస్తున్న వారిని పోలీసులతో ఎందుకు అణిచివేస్తున్నదని ప్రశ్నించారు. పౌరసత్వ సవరణ చట్టాన్ని తమ రాష్ట్రాల్లో అమలు చేయబోమని కొందరు ముఖ్యమంత్రులు ప్రకటించిన విధంగా కేసీఆర్ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. మోడీతో చేసుకున్న లోపాయికారి ఒప్పందం వల్లే కేసీఆర్ సీఏఏపై మాట్లాడడం లేదన్నారు. టీఆర్ఎస్ శ్రేణులు సైతం రోడ్లపైకి వచ్చి ఈ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన గళం వినిపించాలన్నారు. తెలంగాణ ను అప్పుల రాష్ట్రంగా మార్చి ఆదాయం కోసం ప్రజలపై పన్నుల భారం మోపేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ఇటీవల మద్యం ధరలు పెంచడంతో పాటు వచ్చే జనవరి నుంచి రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచేందు కు కేసీఆర్ సిద్ధమవుతున్నాడని చెప్పారు. దేశంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్‌లకు ఎదురుగాలి వీస్తున్నదనీ, ప్రజలు పోరాటాలవైపు వస్తున్నారనీ వివరిం చారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఉన్నారు.

**మోడీ పాలనలో ఆర్థిక సంక్షోభం : తమ్మినేని**

మోడీ ప్రభుత్వ పాలనలో దేశంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడిందని తమ్మినేని వీరభద్రం అన్నారు. సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా ప్లీనరీ సమావేశం మంచాల మండల కేంద్రంలో నిర్వహించగా ఆయన మాట్లాడారు. నోట్ల రద్దు కారణంగా దేశంలో ఆర్థికమాంద్యం ఏర్పడిందన్నారు. ప్రయివేటు కంపెనీలు భారీగా మూత పడటంతో కోట్లాది మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సాధించిన బీజేపీ.. అసెంబ్లీ ఎన్నికల్లో కొట్టుకుపోతున్నదనీ, మహారాష్ట్ర, హర్యానా ఫలితాలే నిదర్శమనీ అన్నారు. కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైద్ధాంతికంగా ఎదిగి, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు చేయాలనీ, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలనీ కార్యకర్త లకు సూచించారు. సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి దుబ్బాక రాంచందర్, మాజీ ఎమ్మెల్యే మస్కు నర్సింహ, జిల్లా కోర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు రాజ్‌భవన్‌లో రాష్ట్రపతికి విందు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

శీతాకాల విడిది నిమిత్తం హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ గౌరవార్థం గవర్నర్ తమిళిసై సౌందరరాజన్.. ఆదివారం రాజ్‌భవన్‌లో విందు ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మొబైల్ యాప్‌ను రాష్ట్రపతి ఆవిష్కరించనున్నారు. కోవింద్ రాక నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై పోలీసు ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించారు.


## ఫారం జి
### ఆసక్తి వ్యక్తపరచుట కొరకు ఆహ్వానం

(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (ఇన్‌సాల్వెన్సీ రీసొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 36ఎ (1) క్రింద)

**సంబంధిత వివరాలు**

| | | |
|---|---|---|
| 1. | కార్పొరేట్ డెటార్ పేరు | జెట్ ఎయిర్‌వేస్ (ఇండియా) లిమిటెడ్ |
| 2. | కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌కార్పొరేషన్ తేది | 01 April 1992 |
| 3. | ఇన్‌కార్పొరేటెడ్/ రిజిస్టర్డు చేయబడిన కార్పొరేట్ డెటార్ క్రింది అథారిటీ | కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆర్‌ఓసి-ముంబయి |
| 4. | కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు సంఖ్య/ పరిమిత లియబిలిటీ గుర్తింపు సంఖ్య | L99999MH1992PLC066213 |
| 5. | కార్పొరేట్ డెటార్ యొక్క రిజిస్టర్డు ఆఫీసు మరియు ప్రధాన కార్యాలయం (ఏదేని ఉన్నచో) యొక్క చిరునామా | రిజిస్టర్డు ఆఫీసు: సిరోయ సెంటర్, సహార్ ఎయిర్‌పోర్ట్ రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400099<br>ప్రధాన కార్యాలయం: జెట్ ఎయిర్‌వేస్ (ఇండియా) లిమిటెడ్, గ్లోబల్ వన్, 3వ అంతస్తు, 252, ఎల్‌బిఎస్ మార్గ్, కూర్ల (వెస్ట్), ముంబయి-400070 |
| 6. | కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌సాల్వెన్సీ ప్రారంభ తేది | 20 June 2019 |
| 7. | ఆసక్తి వ్యక్తపరుచుటకు ఆహ్వాన తేది | **20 డిసెంబర్, 2019 (రౌండ్ 2)**<br>దినపత్రిక ప్రకటన మరియు కంపెనీ వెబ్‌సైట్ కూడా అప్‌డేట్ చేయబడినది. |
| 8. | కోడ్ యొక్క సెక్షన్ 25(2)(హెచ్) క్రింద రీజొల్యూషన్ దరఖాస్తుదారుల కొరకు అర్హత ఇచ్చుట అందుబాటులో ఉందును: | వివరణాత్మక ఆసక్తి వ్యక్తీకరణ ప్రక్రియ పత్రంలో పేర్కొన్న అర్హత నియమావళి www.jetairways.com పై అందుబాటులో ఉంటుంది లేదా fly.JetAirways@in.gt.com కు ఇమెయిల్ ద్వారా కోరవచ్చును. |
| 9. | సెక్షన్ 29ఎ క్రింద వర్తించు అనర్హత యొక్క నిబంధనలు ఇచ్చుట అందుబాటులో ఉందును: | ఐబిబిఐ యొక్క వెబ్‌సైట్: (https://ibbi.gov.in/legal-framework) వద్ద అందుబాటులో ఉంటుంది లేదా fly.JetAirways@in.gt.com కు ఇమెయిల్ ద్వారా అభ్యర్థించవచ్చును. |
| 10. | ఆసక్తి వ్యక్తపరుచుటను స్వీకరణ కొరకు చివరి తేది | 06 January 2020 |
| 11. | ప్రాస్పెక్టివ్ రీజొల్యూషన్ దరఖాస్తుల యొక్క ప్రొవిజనల్ జాబితా జారీచేయు తేది | 09 January 2020 |
| 12. | ప్రొవిజనల్ జాబితాకు ఆక్షేపణలు దాఖలుచేయుట కొరకు చివరి తేది | 14 January 2020 |
| 13. | ప్రాస్పెక్టివ్ రిజొల్యూషన్ దరఖాస్తుల తుది జాబితా జారీచేయు తేది | 17 January 2020 |
| 14. | ప్రాస్పెక్టివ్ రిజొల్యూషన్ దరఖాస్తులకు రీజొల్యూషన్ ప్లాన్స్ కొరకు ఇన్వర్మేషన్ మెమొరాండం, ఎవాల్యూయేషన్ మాట్రిక్స్ మరియు అభ్యర్థన జారీ తేది | 09 January 2020 |
| 15. | రిజొల్యూషన్ ప్లాన్, ఎవాల్యూయేషన్ మాట్రిక్స్, ఇన్వర్మేషన్ మెమొరాండం మరియు తదుపరి సమాచారం కొరకు అభ్యర్థన పొందు విధానం | అర్హతగల ప్రాస్పెక్టివ్ రీజొల్యూషన్ దరఖాస్తులతో ఎలక్ట్రానిక్ విధానంలో పంపించాలి. |
| 16. | రిజొల్యూషన్ ప్లాన్లు దాఖలుచేయుట కొరకు చివరి తేది | 08 February 2020 |
| 17. | రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌కు రిజొల్యూషన్ ప్లాన్లు దాఖలుచేయు విధానం | పోస్టు ద్వారా/నేరుగా సీల్డు ఎన్‌వలప్‌లో అలాగే విధంగా డిజిటల్ కాపీని రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌కు పెన్‌డ్రైవ్‌లో |
| 18. | ఆమోదం కొరకు అడ్జుడికేటింగ్ అథారిటీకు రిజొల్యూషన్ ప్లాను దాఖలుచేయుట కొరకు అంచనా తేది | 28 February 2020 |
| 19. | రిజొల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబరు | అశీష్ చౌఛారియా<br>IBBI/IPA001/IP-P00294/2017-18/10538 |
| 20. | బోర్డుతో రిజిష్టర్డైనట్లుగా రిజొల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క పేరు, చిరునామా & ఇ-మెయిల్ | అశీష్ ఛాఛారియా ఎ: గ్రాంట్ థార్న్‌టన్, 10సి హంగర్‌ఫోర్డ్ స్ట్రీట్, కొలకతా-700017<br>**E: ashish.chhawchharia@in.gt.com** |
| 21. | రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదింపుల కొరకు ఉపయోగించు ఇ-మెయిల్ మరియు చిరునామా | జెట్ ఎయిర్‌వేస్ (ఇండియా) లిమిటెడ్, సిరోయ సెంటర్, సహార్ ఎయిర్‌పోర్ట్ రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400099, E:fly.JetAirways@in.gt.com |
| 22. | తదుపరి వివరాలు ఇచ్చుట లేదా ఇక్కడ లభించును | కార్పొరేట్ డేటార్ వెబ్‌సైట్: www.jetairways.com పై లేదా fly.JetAirways@in.gt.com కు ఇమెయిల్ ద్వారా కోరవచ్చును. |
| 23. | ఫారం జి యొక్క ప్రచురణ తేది | 22 December 2019 (Round 2) |

సం/-
అశీష్ చౌఛారియా
(IBBI/IPA-001/IP-P00294/2017-18/10538)
రిజొల్యూషన్ ప్రొఫెషనల్
జెట్ ఎయిర్‌వేస్ (ఇండియా) లిమిటెడ్ తరఫున
E: RP.JetAirways@in.gt.com
రిజిస్టర్డు చిరునామా మరియు ఐబిబిఐతో ఇమెయిల్ ఐడి:
గ్రాంట్ థార్న్‌టన్, 10సి హంగర్‌ఫోర్డ్ స్ట్రీట్, కొలకతా-700017
E: ashish.chhawchharia@in.gt.com

తేది: 22 డిసెంబర్, 2019
ప్రదేశం: ముంబయి



## పంజాబ్ నేషనల్ బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank ...the name you can BANK upon!
(A Government of India Undertaking)

రికవరీ డిపార్టుమెంట్, సర్కిల్ ఆఫీసు, 6-1-73, రెండవ అంతస్తు, సయీద్ ప్లాజా, అక్కీకాఫూల్, హైదరాబాద్-500004, తెలంగాణ.
Telangana Phone No. 040-23230911/23235212 Fax 040-23233295, E mail cohydsamd@pnb.co.in

**సీజ్‌చేసిన కారు బహిరంగ వేలం**
**సీజ్‌చేసిన కారు అమ్మకపు ప్రకటన**

మా రుణగ్రహీతల యొక్క దిగువ పేర్కొన్న కారు యొక్క బహిరంగ వేలం కొరకు **"ఎక్కడ ఉన్నవి అవి అక్కడ అలాగే ప్రాతిపదికన"** బిడ్లు ఆహ్వానింపబడుచున్నవి. రుణగ్రహీతలు EMI's చెల్లించుటలో డిఫాల్టు చెందినందున, బ్యాంకు కారును సీజ్‌చేసింది మరియు వాటిని **దిగువ** పేర్కొన్న **బ్రాంచి ఆఫీసుల** వద్ద వేలం వేయబడును.

| క్ర. సం. | బ్రాంచ్ పేరు | రుణగ్రహీత పేరు | కార్ల వివరణ, రిజిస్ట్రేషన్ తేది& నెం. మరియు మోడల్ & రంగు | ధరావత్తు ఖాతా నెం. ధరావత్తు చివరి తేది | IFSC Code | రిజర్